అవకాశాలు మెరుపుల్లాంటివి. వాటిని శాశ్వతం చేసుకోడం సాధ్యంకాదు, అయితే మెరుపు తర్వాత చీకటి ముసురుకున్నట్టే, అవకాశాన్ని విడుచుకున్న తర్వాత విషాదం తప్పదేమో!

రేడియో కొనాలన్న కోరిక నాకు సంగీతంతో ఉన్న పరిచయం అంత పాతది. సంగీతంతో నాకు పరిచయం ఎప్పుడు కలిగిందో నేను స్పష్టంగా చెప్పలేను. బహుశా నన్ను అమ్మ ఉయ్యాలలో పడుకోబెట్టి ఊపి ఊపి చేతులు నొప్పెట్టి నా ఏడుపు ఆపుచెయ్యడానికి తను చిన్నప్పుడు నేర్చుకున్న పాటలు పాడినప్పుడు కలిగి వుంటుంది.

ఊహ తెలియని నా మనస్సును, ఇంకా ఎదగని నా మెదడును అవి కొద్దో గొప్పో ఆకర్షించే వుంటాయి. అమ్మ ఇప్పటికీ చెబుతూ వుంటుంది. పాట విన్నప్పుడల్లా నేను ఏడుపు మానేసేవాణ్ణిట.

రేడియోపట్ల బలమైన ఆకర్షణ నాకా రేళ్ళుండగాకలిగిందనుకుంటాను. అప్పుడు హైదరాబాదులో ఉన్న పెద్ద మావయ్య ఇంటికి వెళ్ళేం. పెద్ద మావయ్య చాలా డబ్బున్నవాడు. వాళ్ళిల్లు జానపద సినిమా సెటింగంత వుండేది. ఆ ఇంట్లో అందరి దగ్గర తలో రేడియో ఉండేది. (ఇప్పుడు మావయ్య మరీ డబ్బున్న వాడయిపో యాడు. వాళ్ళింట్లో ఇప్పుడందరికీ ఎన్నెన్ని రేడియోలున్నాయో!)

మధ్య హాల్లో నల్లగా మెరుస్తూండే పెద్ద రేడియో ఇప్పటికీ నా మనోఫలకం మీద కదులుతూ వుంటుంది. అప్పుడక్కడేదో పెద్ద దెబ్బలాటఅయి మేమందరం కోపంతో వచ్చేసేపట. అవేవీ నాకు గుర్తు లేవు. నాకు గుర్తున్నదల్లా వాళ్ళింట్లోని రేడియోలు అందులోంచి వచ్చిన తియ్యని పాటలు.


మా ఇంట్లో వాళ్ళసలు రేడియో మొహం తెలియని వాళ్ళని అనలేం. మా యింట్లోకూడ ఒక రేడియో వుండేది. అసలు రేడియోగది అని ప్రత్యేకంగా ఒక గది వుండేది. మేవద్దెకుంటున్న మూడు గదుల్లోను మొదటిదాన్ని హాలని. రెండవ దాన్ని వంటగదని అన్న తర్వాత మూడవ దాన్ని ఏవనాలో తెలీక నాన్న యెదురుగా మ్యూజియంలోంచి ఎత్తుకొచ్చినదాన్లా కని పిస్తున్న రేడియోని చూసి దానికి రేడియో గది అని నామకరణం చేశాడు. మా నాన్న తన జీవితంలో పెట్టిన పేర్లన్నిటిలోను (మా అందరి పేర్లూ కలుపుకుని) అదే మంచి పేరని నా అభిప్రాయం.

ఆ రేడియో వెనకో కథ వుంది. మా తాతయ్య మిత్రుడొకడు మా తాతయ్య యిచ్చిన అప్పు తీర్చకుండా చచ్చిపోతే. అతి మంచివాడయిన ఆయన కొడుకు (అతనిప్పుడు యెక్కడో హోటల్లో క్లీనర్ గానో, సర్వర్‌గానో పనిచేస్తున్నాడుట) మా తాతయ్య ఇచ్చిన డబ్బుకి బదులుగా ఆ రేడియోని ఇచ్చాడుట. మా మామ్మ దాన్ని అమ్మేసి తన మంగళసూత్రం బాగు చేయించమని ఎంత గొడవ పెట్టినా తాతయ్య తన మిత్రుడిమీదున్న అభిమానం తోటో, లేక బజార్లో అమ్మజూపితే తక్కువధరకి కొనేస్తారన్న భయంతోటో, లేక మామామ్మ మంగళసూత్రంమీద గౌరవం లేకో, దాన్ని అమ్మలేదు

ఇక్కడ ఆ రేడియో గురించి కొంచెం చెబుతాను. అది శిథిలావస్థలో ఉన్న ఒక నాటి మహాశిల్పంలా ఉండేది. దాని అసలు రంగు నలుపేమోగాని అది అప్పటికే బూడిదరంగుకి మారిపోయింది. రేడియో మాత్రం చాలా పెద్దది. అంత పెద్ద రేడియోని నేను మళ్ళీ ఎప్పుడూ చూడలేదు. ముందర ఉండే గుడ్డలాటి కవరింగ్ అక్కడక్కడ చిరిగిపోయి స్పీకర్ బయటకు కనిపిస్తూ ఉండేవి.

ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే అది ఎనిమిది బాండ్ల రేడియో. ఆ ఎనిమిది బాండ్లు రేడియోకి ముందర ఎనిమిది బటన్లలాగ అమర్చబడి ఉండేవి. ఆ రోజుల్లో నేను మా చిన్నక్క వాటితోటి "పైపు ఆట" ఆడుకునేవాళ్ళం.

ఆ రేడియో లోపల ఎప్పుడూ ఒకటో, రెండో ఎలుకలు ఉండేవి. అవి అటూ, ఇటూ తిరుగుతూ ఉండేవి. కాని నాకవి ఎప్పుడూ పెద్ద డిస్టర్‌బెన్స్ కలగచెయ్యలేదు. ఎందుకంటే ఆ రేడియోలోంచి వాటన్నిటిని మించిన శబ్దాలు వస్తూ వుండేవి. లైటు ఎప్పుడో కాని వెలిగేది కాదు. కొంతకాలం అయిన తర్వాత బాండ్ తెగిపోయింది. (దాన్ని బాండ్ అనచ్చో లేదో నాకు తెలీదు. ఎందుకంటె నాకు రేడియోతో వున్న పరిచయం చాలా తక్కువ) మనం ఏ స్టేషను ట్యూన్ చేస్తున్నామో తెలిసేదికాదు. ఆ రేడియో ఇలాటి స్థితిలో వున్నా నేను వింటూండేవాడిని. అవును నేనొక్కణ్ణే వినేవాణ్ణి. ఆ బిర




బిరల మధ్య. ఆ చిటపటల మధ్య ప్రపంచంలోని అతి తియ్యని వస్తువు—సంగీతాన్ని ఆస్వాదించడానికి ప్రయత్నించేవాణ్ని.

నాకు రేడియోపట్ల వున్న పిచ్చివల్ల నేను అనేక విమర్శలకు గురి అయ్యేవాడిని.

"ఒరే మన మీద పక్కవాటావాడు న్యూసెన్స్ కేసు పెడతాడు.' అనేవాడు అప్పట్లో లాయరవడం తనజీవిత ధ్యేయం అని చెప్పుకునే పెద్దన్నయ్య. ప్రస్తుతానికి యెవడేనా సాక్ష్యానికి పిలిచి పది రూపాయి లిస్తాడేమో అని చూస్తున్నాడు.

"నాయినా రవీ నువ్వు పెద్దయివ



# ఆకాశ కుసుమం

ముళ్ళపూడి నాగేశ్వరరావు

"ఎందుకురా ఆ వెధవ రేడియో? కట్టిపడెయ్యక - కరెంటు ఖర్చు." అనేవాడు నాన్న. బహుశా అలాటిసమయాల్లో ఆయనకి తన ఆర్థిక పరిస్థితి గుర్తుకొచ్చేది.

"నా చదువు పాడయిపోతోంది. ఒక్క ముక్క ఎక్కటల్లేదు. ఆర్పుతావా లేదా?" అనేది పెద్దక్క. అబ్బ ఆ రోజుల్లో పెద్దక్క ఎంత చదివేదోకాని ఏం లాభం ఆ చదువు ఆమెకు ఉద్యోగాన్ని కాని, మొగుణ్ణికాని తెచ్చిపెట్టలేకపోయింది.

## పాస్ కండి!
## పోస్టల్ కోచింగ్ ద్వారా

S. S. C. ఫెయిలయినవారు ఇంటర్ ఫైనల్ 1980 పరీక్షలకు అర్హులు. 1975లో SSC లేదా 1977లో Inter పాసైనవారు B. A. B.Com final 1980 పరీక్షలకు అర్హులు. డిగ్రీ పాసయినవారు B.Ed/M.A final పరీక్షలకు అర్హులు. ప్రవేశాలకు ఆఖరు తేదీ 8-2-80. ప్రతి ప్రాస్పెక్టస్‌కు రూ. 5/- M.O. చేయండి.

**Usha Evening College** (Regd)
Up Stairs of Jupiter
Rolling Shutters Co.,
Bakaram Road, Musheerabad.
HYDERABAD-48
(H O : T.Nagar, MADRAS-17)



వార్తలకు, వ్యాఖ్యలకు
## "ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.



**దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవతుర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ రండి.

డా॥ **దేవర**, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 5వ లైను, బ్రాడీపేట, గుంటూరు-2



ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనా సరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

GAUTAM CHIKITSALAYA
(S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)


తర్వాత రేడియోల షాపులో పనిచేస్తూ రేడియో విందువుగాని. కాని ముందుదాన్ని ఆర్పెయ్యి." అనేవాడు చిన్నన్న. ప్రస్తుతానికి ఆ వుద్యోగంకూడా రాక తనలో తను నిశ్శబ్దంగా ఏడుస్తున్నాడు.

"ఆ వెధవ రేడియో దగ్గర కూర్చోక పోతే వొచ్చి నా కొంచెం పనిలో సహాయంచెయ్యకూడదూ" అనేది అమ్మ. అవును అమ్మ మమ్మల్నెడుగుర్ని కని నిజంగా అలసిపోయింది. నీరసపడి పోయింది.

ఎవరి మాటలు నేను లక్ష్యపెట్టేవాడిని కాదు. అసలు మా ఇంట్లో ఎవళ్ళూ రెండో వాళ్ళ మాటలు లక్ష్యపెట్టరు. నిజానికి ఆ రేడియో వినడానికి నేను తప్ప మరెవరూ ఇష్టపడరేమో! ఒక్కోసారి నేను దాంట్లో ఘంటసాల కంఠం విని సుశీల కంఠం అని, సుశీల కంఠం విని ఘంటసాల అని అనుకున్న సంఘటనలు కూడా వున్నాయి.

ఒక రోజు స్కూలునించి వొస్తూంటే ఎక్కడో రేడియోలోంచి "పాడవేల రాధికా.." అని వినిపిస్తోంది. ఆ పాటంటే నాకు ప్రాణం. ఇంటికి పరిగెట్టుకుంటూ వచ్చాను — మా రేడియోలో విందామని. మా రేడియోలో అప్పుడప్పుడు నేను కష్టపడి సిలోన్ కూడా పెట్టుకునే వాణ్ణి. అలా పరిగెట్టుకుంటూ వచ్చిన నేను షాక్ అయిపోయాను. ఖాళీగా వున్న టేబుల్ని చూసి, మా వాటాలోకి కాకుండా మరో వాటాలోకి వచ్చానేమో అనిఅనుమానంగా చూస్తుంటే నాన్న కనిపించాడు.

"ఏరా రేడియోకోసం చూస్తున్నావా? అమ్మేసేను. రేడియోలు బాగుచేసేవాడికి. తొంభై రూపాయ లిచ్చేడు." అన్నాడు నాన్న తన ప్రయోజకత్వానికి మురిసిపోతూ.

"అవును. ఉన్న వస్తువులు అమ్మడం కంటె మనంచేసే నిర్వాకం ఏం ఉంది." అమ్మ సణిగింది. ఆమెకు అంతకంటె గట్టిగా మాట్లాడడానికి ఓపికలేదని నా అనుమానం.

"అది ఏ మ్యూజియంకో అమ్ముంటే చాలా డబ్బులొచ్చేవి" అన్నాడు పెద్దన్న.

తన తెలివితేటలు ఉపయోగించి కష్టపడకుండా డబ్బెలా సంపాదించాలా అన్నదే వాడి ఆలోచన.

"అమ్మయ్య టేబిల్‌మీద యించక్కా పుస్తకాలు పెట్టుకోవచ్చు" అంది ఎప్పుడూ పుస్తకం తెరవని చిన్నక్క.

మిగిలిన వాళ్ళందరూ కూడా ఏదో అన్నారు నేను తప్ప. అందరికంటే ఎక్కువ ఆనందించింది పెద్దక్క. అప్పుడొచ్చిన డబ్బుతో దాని మొదటి చీర కొన్నారు పెళ్ళి చూపులకని. దాన్ని మొన్న అమ్మ స్టీలు సామాన్లవాడికి అంటగడదామని ఎంత ప్రయత్నించినా వాడు తీసుకోలేదు. అది అంత పాతదై పోయింది. కాని అక్కకింకా పెళ్ళవ్వలేదు.

ఈపాటికి మా ఆర్థిక పరిస్థితి మీకు అర్థం అయ్యే వుంటుంది. ఆదాయం రెండు, వ్యయం పద్నాలుగూ మా నాన్న జీవితం. మాది మధ్యతరగతి కుటుంబం అన్నీ అమ్మా నాన్న. అన్నయ్యా అందరూ అదోరకమైన సంతృప్తిని పొందుతూ ఉంటారు. నాకు చిరాకు వేస్తుంది. ఎన్నిసార్లు నెలాఖరురోజుల్లో ఇంటిల్లపాదీ ఒంటిపూట భోజనం చెయ్యలేదు! అప్పట్లో నాకు ఆకలి ఎక్కువగా వేసేది. ఆకలికి ఆగలేకపోయేవాణ్ణి. అలాటి రోజుల్లో అన్నంపెట్టిన రాధత్తయ్యని నేనెప్పటికీ మర్చిపోలేను. వాళ్ళప్పుడు తిరుపతిలో ఉన్నారుట. రాధత్తయ్య వాళ్ళమ్మాయి లక్ష్మి ఎంత బాగా వీణ వాయించేది. ఎన్నిసార్లు ఆ వాద్యం వింటూ ఆకలి మర్చిపోదామని ప్రయత్నించి విఫలుణ్నయి "అత్తా ఆకలేస్తోందనో". "అత్తా అన్నం ఇంకా మిగిలుందా?" అనో అడిగేవాణ్ణి. అన్నట్టు చెప్పడం మర్చిపోయాను. వాళ్ళింట్లో కూడ ఒక అందమైన రేడియోవుండేది.

నేను పదోక్లాసు చదువుతుంటే నా జీవితంలోకి రేడియోలాంటి మరొక ఆకర్షణీయమైన వస్తువు ప్రవేశించింది.

* * *

నేను స్కూలునించి తిరిగి వస్తున్నప్పుడే చూశాను దాన్ని. మళ్ళీ కూరగాయలు తీసుకు రావడానికి వెళుతున్నప్పుడు, తిరిగి వస్తున్నప్పుడు, ఖాళీ కిరసనాయిలు డబ్బా తీసుకెడుతున్నప్పుడు, దాన్ని సగానికి నింపి తెస్తున్నప్పుడు కూడా చూశాను.

ఇంతట్లోకే రాజు వచ్చాడు. వాడితో గుమ్మంలో నిలబడి మాట్లాడుతున్నంతసేపూ దానికేసి చూస్తూనే ఉన్నాను.

"ఏమిటీ పరధ్యాన్నంగా ఉన్నావ్?" అన్నాడు కూడా రాజు.

సాయంత్రం నాలుగ్గంటలనించి రాత్రి ఏడింటివరకూ అది అక్కడే ఉంది. అది సిమెంటురంగో, నీలమో సరిగ్గా తెలీటల్లేదు. పాలపిట్ట రంగుకూడ అయి ఉండవచ్చు. చాలా అందంగా ఉంది. అప్పుడప్పుడు నా ఊహల్లో కదిలే అందమైన ట్రాన్సిస్టర్లను పోలి ఉంది. ఎవరోదాన్ని అక్కడ పెట్టి మర్చిపోయి ఉంటారు. అది ఎదురుగుండా ఇంటి డాబా గోడ మీద ఉంది. రాత్రి రోడ్డుమీదపోయే రౌడీ ఎవరేనా దాన్నిచూస్తే అవలీలగా తీసుకు

పోతాడు డాబాఎక్కి. భోజనంచేసి చదువు ముందు కూర్చున్నానేకాని దృష్టంతా ఆ ట్రాన్సిస్టరుమీదనే ఉంది. ఒక్కో వాక్యాన్ని పదిసార్లు చదువుతున్నాను కాని అర్థం కావటంలేదు. చిన్నక్క మొన్న అమ్మతోటి చెబుతోంటే విన్నాను ఆ యింట్లో యెవరో కొత్తగా దిగేరని.

"పోనీ వెళ్ళి చెబితే" ఆ ఆలోచన నన్ను దొలిచేయడం మొదలు పెటింది. ఇంక ఆగలేక చెప్పులేసుకుని బయటకు నడిచాను.

తలుపు తట్టిన తర్వాత రెండు నిమిషాలకి కాని తెరుచుకోలేదు. ఈ లోపల నా గుండె యెంత వేగంగా కొటుకుందో, వెనక్కి తిరిగి వెళ్ళిపోదామనుకుంటోంది. తలుపు తెరుచుకుంది. ఒక ముఫై ముఫై ఐదేళ్ళ స్త్రీ నిలబడి నవ్వుతోంది.

"ఎవరు కావాలి బాబూ?...."

నేను తడబడ్డాను.

"నేను, నేను...."

"ఎవరు కావాలి బాబూ?" మళ్ళీ అడిగింది ఆవిడ. ఆమె కంఠంలో దయ ధ్వనించింది.

"నేను ఎదురుగుండా ఇంట్లో ఉంటున్నానండి. మీ మేడ గోడమీద ట్రాన్సిస్టరొకటి ఉండిపోయింది నాలుగింటినుంచి—చెబుదామని వచ్చా." త్వర త్వరగా అన్నాను.

"అలాగా లోపలికి రా బాబూ" అందావిడ అడ్డు తొలగుతూ.

"ప్రియా. ట్రాన్సిస్టరు డాబామీద వదిలేశావట. పోయి తీసుకురా." అని చిన్న కేక వేసింది.

పక్కరూములోంచి పరికిణీ, వోణీ వేసుకున్న పదిహేనేళ్ళ అమ్మాయి పరిగెట్టుకుంటూ వచ్చింది. "ఓ మైగాడ్." అంటూ మెరుపు మెరిసినట్టు వెళ్ళిపోయింది.

"లోపలికిరాబాబూ" మళ్ళీ అందిఆవిడ.

"పర్వాలేదండీ నేను వెళ్ళిపోతా."

"అలా కాదు లోపలికి రా."

లోపలికెళ్ళి కూర్చోక తప్పలేదు.

"ఏం చదువుతున్నావ్ బాబూ?"

"టెన్త్‌క్లాసండీ."

"అలాగా-మా ప్రియకూడ టెన్త్‌క్లాసే ఏ స్కూలు?"

చెప్పాను.

"బాగా చెబుతారా?"

బాగా చెప్పరని చెప్పలేక "చెబుతా"రని చెప్పాను.

"మా ప్రియను కూడ అందులోనే చేరుద్దామనుకుంటున్నాం దగిరకదా."

ఇంతలోనే పవిట సరిచేసుకుంటూ, రేడియో ట్యూను చేసుకుంటూ గదిలోకి వచ్చింది ఆ అమ్మాయి. ఆ అమ్మాయికేసి చూడ్డానికి సిగ్గుపడ్డాను- ఎందుకంటే వాళ్ళమ్మగారు కూడా అక్కడే వున్నారు. కాని చూశాను. చూడగానే అందగత్తె అనిపించింది. ఆమె ముఖంలో ఇంకా పసిపిల్ల అమాయకత్వం పోలేదు.

"మా అమ్మాయి-ప్రియ. పూర్తి పేరు ఇందిరా ప్రియదర్శిని."

"ఇతను...." ఆగిపోయింది ఆవిడ.




కేశ సంపదకు

రీటా




స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది

అవును ఆవిడకి నా పేరు చెప్పలేదుకదా.

"రవీంద్ర" చెప్పాను.

"ఆ. రవీంద్ర. మన ఎదురింటివా రబ్బాయి"

ఆమె నవ్వింది. నాకేం అనాలో తెలీ లేదు. చివరికి "నమస్తే" అన్నాను కుర్చీ లోంచి సగంలేచి. ఆ అమ్మాయి మళ్ళీ నవ్వింది.

"ఇద్దరూ క్లాస్‌మేట్స్ కదా-నమస్కారా లెందుకు? మీరిద్దరూ మాట్లాడుతూ వుండండి." అంటూ ఆవిడ లోపలికి వెళ్ళింది. నాకేం మాట్లాడాలో తెలీలేదు.

"మీ పేరు రవీంద్రనాధ్‌టాగూరా?" అడిగింది ఆమె....

"కాదండీ రవీంద్ర."

"టాగూర్ గీతాంజలి చదివారా?" ఆమె మాట్లాడే పద్ధతినిబట్టి ఆమెకు తెలుగు సరిగారాదని తెలుస్తోంది

"లేదండి. నాకు ఇంగ్లీషు అంత బాగా రాదు." ఆ రెండోమాట ఎందుకన్నానో నాకు ఇప్పటికీ అర్థంకాదు.

ఇంతలోకే ఆవిడ లోపలినుంచి గ్లాసుతో ఏదో తెచ్చి ఇచ్చింది.

"అహ వద్దండీ" అన్నాను.

"పర్వాలేదు తీసుకో- ఫ్రూట్ జ్యూసే కదా." అందావిడ. తీసుకున్నాను చల్లగా ఉంది ఫ్రిజ్‌లోంచి తెచ్చినట్టున్నారు. అదే నేను మొదటిసారి ఫ్రూట్‌జ్యూస్ తాగడం. తర్వాత చాలాసార్లు తాగాను వాళ్ళింట్లో.

"వొస్తానండి" లేచాను.

"మంచిది బాబూ మా ప్రియకు కొంచెం హెల్ప్ చెయ్యాలి నువ్వు." అందావిడ నవ్వుతూ.

* * *

కొంచెం ఆలోచిస్తే మా ఇంట్లో రేడియో లేకపోవడం కొంచెం ఆశ్చ ర్యంగా అనిపిస్తుంది. ఎందుకంటే మాతో సమానమైన ఆర్థికస్థితిలో ఉన్నవాళ్ళింట రిళ్ళలోను ఏదో ఒక డొక్కు రేడియో పాడుతూనే ఉంటుంది. మా ఇంట్లో వాళ్ళందరికీ. ముఖ్యంగా మా అమ్మకీ నాన్నకీ సంగీతం అంటేగాని. బయట ప్రపంచంలో జరుగుతున్న విషయాలంటే గాని ఆసక్తి లేదు. అందుకే మా యింట్లో రేడియో లేదు.

ప్రియకూడ మా స్కూల్లోనే చేరింది. తనకు ఇంగ్లీషుతప్ప మరేం రావు. ముఖ్యంగా లెఖ్ఖలు. నేను చాలా సాయం త్రాలు వాళ్ళింట్లోనే గడిపేవాణ్ణి. ప్రియకు లెఖ్ఖలు చెబుతూనో, ఏదేనా పుస్తకం చదువుతూనో, కమలమ్మగారితోటి కబుర్లు చెబుతూనో, రేడియోకాని టేప్‌రికార్డర్ కాని వింటూనో, ప్రియవాళ్ళనాన్నగారి తోటి చెస్ ఆడుతూనో—మొత్తంమీద ఆ యింటికి నాకు మధ్య సంబంధం పెరిగి పోయింది.

ఇద్దరం టెన్త్ పాస్ అయ్యాం. నేను స్కూలు సెకండొచ్చాను. ప్రియ మామూ లుగా పాసయింది. ఇద్దరం యింటర్మీడి యట్‌లో చేరాం గ్రూప్ వొకటే-బైపీసీ. ఆమెకు ఎంబీబియ్యెస్సంటె యిష్టం కాబట్టి ఆ గ్రూప్ తీసుకుంది. మరి నేను? నాకూ డాకరవ్వాలనే కోరిక వుంది. కాని చదివే తాహతులేదు. ఏ గ్రూప్ తీసుకున్నా ఒకటే అని అది తీసుకున్నాను.

ఒకరోజు సాయంత్రం కాలేజీ నుంచి ఇంటికి వచ్చేటప్పటికి హాల్లో అదే. ముందర గదిలో ఏదో హడావిడి జరుగు తోంది. అందరూ ఏదో మాట్లాడుకుంటు న్నారు.

"అదిగో రచయిత వచ్చాడు" అన్నాడు పెద్దన్నయ్య.

"ఏవిటి?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఇదిగో చూడు" అంటూ అందిం చింది చిన్నక్క రెండు కాగితాల్ని. రెండిటిమీద ఒక ప్రముఖ పత్రిక ఆఫీసు ముద్ర ఉంది. ఆ కాగితాల సారాంశం- నేను సంవత్సరం క్రితం పంపిన రెండు కథలూ తమకు నచ్చాయని వీలువెంబడిని ప్రచురిస్తామని.

నా చేతులు ఒణికేయి. ఆనందంతో కేకలు పెట్టాలనిపించింది. నేను రచయితగా గుర్తింపబడ్డాను. ఐతే ఇంట్లో ఎవరూ ఇది పట్టించుకున్నట్టు లేరు. చిన్నక్క దగ్గర నుంచి నాన్నవరకు అడిగిన ప్రశ్న ఒకటే "ఎంతొస్తుంది డబ్బు?"

"వొందొస్తుందేమో" అన్నాను.

"ఏం చేస్తావ్?"

ఆలోచించకుండానే చెప్పాను "రేడియో కొంటాను." అన్నానే కాని దానికింకా డబ్బు కావాలని తెలుసు. కనీసం టూ బాండ్ ట్రాన్సిస్టరయినా కొనాలి. అది కనీసం రెండొందల రూపాయిలపైన వుంటుంది. ఇంకా డబ్బు కావాలి. కథలు రాయడం మొదలు పెట్టాను. పూర్వం కంటె బాగా వస్తున్నట్టున్నాయి.

ఆ ఉత్తరం వచ్చిన రెండు నెలలకి నా కథలు పత్రికలో పడ్డాయి.

"పార్టీ ఇవ్వాలి. కనీసం సినిమాకి తీసుకెళ్ళాలి." అంది ప్రియ. బహుశా నా కథలు పడినందుకు ఆమె నాకంటె ఎక్కువ సంతోషించింది.

"నీకు తెలుసు-నేను బీదవాణ్ని."

"డామిట్! నేను తీసుకెళతానురా."

"వొద్దు- బాగుండదు."

"ఏవిటి బాగుండదు సినిమానా?"

ఇంతలోకే కమలమ్మగారు అక్కడికి వచ్చింది.

"అమ్మా, నేనూ రవీ సినిమాకెడు తున్నాం."

"మీరు కూడా రండి." అన్నాను. నేను రమ్మన్నాననో లేక మేమిద్దరం వెళ్ళినట్టు తెలిస్తే, వాళ్ళాయన చిరాకుపడతాడనో ఏమో గాని ఆవిడ కూడ వచ్చింది.

అది నేను చూసిన మొదటి ఇంగ్లీషు సినిమా. ఆ సినిమా పేరుకాని కథకాని గుర్తులేవు. కాని సినిమా అంతా నామీదకు వంగి, ప్రియ చెప్పిన మాటలూ, కమలమ్మ గారి సిగలో ఒదిగిన మల్లెలు పంపిన సువా సనలూ నాకింకా బాగా గుర్తున్నాయి.

* * *

అనుకున్నటుగానే వొంద రూపాయి లకి చెక్కు పంపిందా పత్రిక. బ్యాంక్‌లో ఎకౌంట్ తెరచి అందులో ఆ చెక్ డిపా జిట్ చేశా.

నే రాసిన కథలన్నీ తిరిగి రావటం మొదలు పెట్టాయి. కనీసం వొక్కటికూడ పడటల్లేదు. ఐదు నెలలు గడిచాయి. ఒక రోజు భోజనాల దగ్గిర అన్నాడు నాన్న.

"ఈ రోజు అమ్మని డాక్టరుకి చూపిం చాను. రక్తం అస్సలు లేదుట. మందులు వాడాలి. లేకపోతే ప్రమాదం. నా దగిర డబ్బులేదు. కనీసం ఓ యాభై అప్పియ్య. మళ్ళీ తీర్చేస్తాను" తుంచితుంచి మాట్లా డాడు నాన్న.

"అలాగే" అన్నాను. అవును నాకు రక్తం యిచ్చి నాలోని ప్రతి అణువు ఏర్పడటానికి కారణభూతురాలైన అమ్మ కోసం అఫ్ట్రాల్ ఓ యాభై రూపాయలు ఇవ్వలేను. అవి తిరిగి రావని తెలుసు.

నా ఇంటర్మీడియెట్ అయిపోయింది. ఫస్ట్ క్లాస్ వచ్చింది. మా ఆర్థిక పరిస్థితిలో

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 పీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

Samaj Kalyan (R.L. 78)
(P. o) Katri Sarai (Gaya)

మార్పేం లేదు ప్రియది ఫిజికల్ సైన్సెస్ ఉండిపోయింది.

"కంగ్రాట్స్. మెడికల్ ఎంట్రన్సు రాసున్నావా?" అంది ప్రియ.

"లేదు."

"అదేం? యు మస్టెపియర్."

"ప్రియా నామీద జోక్ చేస్తున్నావా?"

ప్రియ దెబ్బతిన్నట్టు చూసింది. ఆమె మనసు నొప్పించాను.

"రవి నువ్వు డాకరు చెయ్యాల్సిందే. నాకు మెడిసన్ అంటేవిపరీతమైన ఇషం"

"ప్రియా నాక్కూడా ఇష్టమే నాకున్న తీరని కోరికల్లో అదొకటి. మా ఆర్థిక పరిస్థితి గురించి నీకు తెలుసు. మాకు రెండు పూట్లా భోంచెయ్యడమే కష్టంగా ఉంది."

"రవీ నేను నిన్నుచదివిస్తాను మెడిసన్- మా నాన్నగారితో ఈవేళే మాట్లాడతాను.'

మర్నాడు సాయంత్రం యధాప్రకారం వెళ్ళాను ప్రియ ఇంటికి. ప్రియ విచారంగా కనిపించింది. కొంచంసేపు మాట్లాడిన తర్వాత అంది. "డాడీతో చెప్పాను. ఆయన ఒప్పుకోలేదు. అయామ్ ఆఫుల్లీ సారీ."

"లవ్ మీన్స్ నాటెవర్ హావింగ్ టు సే యువార్ సారీ" అనే లవ్ స్టోరీలో వాక్యం నా నోటి చివర వరకు వచ్చి ఎందుకో ఆగిపోయింది.

నేను బి. కామ్ లో చేరాను.

*   *   *

ఊహల్లో విహరించడం ప్రతి మనిషికీ దేవుడిచిన వరం. అందులో దేవుడు నాకెందుకో కొద్దోగొప్పో ఊహాశక్తిని కూడా ఇచ్చాడు. అందమైన సాయంత్రంలో ఆకాశంలోకి చూస్తూ పార్కులో పచ్చని పచ్చగడ్డి మీద పడుకున్నప్పుడు. చలి వేసుంటే. ఇంట్లో ఎవళ్ళూ దెబ్బలాడుకోకుండా ఇల్లు ప్రశాంతంగావున్న శీతకాలం ఉదయాలు అక్కడక్కడ చిరుగులున్న దుప్పటిలో ముడుచుకుపోయి పడుకున్నప్పుడూ, నేను ఊహాలోకాల్లో తేలిపోయేవాణ్ని. నాకున్న అందమైన కలలు రెండు ఒకటి నేను డాక్టర్నవడం. రెండు నా రెండోకల ప్రియ-ప్రియ నాకుదక్కడం

అవి రెండూ అందమైన కలలేకాని నా కంటని కలలు. అవిరెండూ నిజం అవుతాయని నే నెప్పుడూ ఆశించలేదు. అప్పుడు కూడ నాకున్న ఒకే ఒక తీవ్రమైన కోరిక -రేడియో.

ప్రియను నేను ప్రేమించానాలేదాఅనేది చాలా సిల్లీ ప్రశ్న. నేనామెను ఒక అపురూపమైన వసువుగా ఆరాధించేవాణ్ణి. నా ఆలోచనలమీద నాకే ఆశ్చర్యం వేసేది. నా పైన యింకా పెళ్ళవవలసినవాళ్ళు ఆరుగురుండగా నేను ప్రేమలో పడడం పెళ్ళి గురించి వూహించడం. అర్థరహితంగా అనిపించేది. నేను పాతాళ లోకంలో వున్నాను. నా పైన యింకా ఆరుగురున్నారు. నేను పూర్తిగా మనిషిగా మారడానికి యింకా యెంతకాలం పడుతుందో. అవును నేనింకా యెదగని జీవిని.

ప్రియను చూసినప్పుడల్లా నా మనస్సులో విచిత్రమైన భావాలు రేకెత్తేవి. మనసు గాలిపటంలా ఎగిరిపోబోయేది. కాని నా ఆర్థిక పరిస్థితి దాన్ని పటి లాగేది కాని నిజమైన విషాదం మరొకటి. అది ప్రియ కూడా నన్ను ప్రేమించడం. ఆమె తన ప్రేమను నాకివ్వడానికి సిద్ధంగాఉన్నా తీసుకోలేని పరిస్థితి నాది మొదట్లో నేను "ప్రియా" అని పిలవడానికి సిగ్గుపడి "ఇందిరా" అని పిలిచేవాణ్ని. "నన్నందరూ ప్రియ అనే పిలుస్తారు." అంది ప్రియొకసారి. అప్పటినుంచి "ప్రియదర్శినీ" అని పిలవడం మొదలుపెట్టాను "ప్రియదర్శినేమిటి? దూరదర్శిని లాగ." అని కొట్టిపడేసింది ప్రియ. అప్పటినుంచి ప్రియా అనే పిలవడం మొదలుపెట్టాను

"కవులు ఏం రాసినా ఏం మాట్లాడినా వాటి వెనుక అర్థంకూడా వరిగెడుతుందట నువ్వు కవివి నీ పిలుపు వెనుక అర్థం కూడా వుందా?" ఓసారి ప్రశ్నించింది ప్రియ. నేను ఉక్కిరి బిక్కిరి అయిపోయాను. కొన్నిసార్లు మనని అదృష్టం వరించినా చికాకుగానే వుంటుంది.

*   *   *

మనిషి జీవితంలో కొన్ని సంవత్సరాలు ఎటువంటి మార్పూ లేకుండా జరిగిపోతాయి హఠాత్తుగా ఏ ఐదు నిమిషాల్లోనో ఒక సంఘటన జరుగుతుంది. దానితో అతని జీవన గతిలో మార్పు వస్తుంది.

నా జీవితంలో రెండు సంవత్సరాలు మామూలుగా గడిచిపోయాయి- అంటే సాఫీగా సాగేయని అర్థంకాదు. ఎలాగో కష్టపడి అక్క పెళ్ళి చేశాడు. నాన్న. దాంతోటి ఆర్థిక పరిసితి మరింత దెబ్బతింది.

కథలు. అప్పుడప్పుడు అచ్చవుతున్నాయి. డబ్బులు వస్తున్నాయి. కాని వాటిని అవసరాలు మింగేస్తున్నాయి. రేడియో కొనాలన్న నా కోరిక అలాగే ఉండిపోయింది. బహుశా దానిమీద నా ఆసక్తి తగ్గిపోయిందేమో. ప్రియతో పరిచయం ప్రియంగానే నిలిచింది. అదొక అందమైన కల. ఎప్పుడు కరిగిపోతుందో అని అనుక్షణం భయపడేవాణ్ని.

నా భయాలు ఆవేళ పోలమ్మ తెచ్చి ఇచ్చిన చిన్న చీటీతో నిజం అయ్యాయి ప్రియా వాళ్ళకి. మాకూ వున్న ఒకే ఒక సామాన్య విషయం (కామన్ థింగ్) పోలమ్మ. పోలమ్మ వాళ్ళింట్లోను మా ఇంటోను కూడ అంట్లు తోముతుంది.

పావుతావు సైజు కాగితాన్ని నాలుగు మడతలుగా పెటి. చింపి ఒక ముక్కమీద రాసినట్టుగా వుంది. బాల్ పాయింట్ పెన్ తో కంగారుగా రాసినట్టుంది.

"త్వరగా రా. వెంటనే రా. వీలుచేసుకుని రా."

వెంటనే వెళ్ళాను ప్రియ హాల్లోనే ఎదురొచ్చింది నన్ను చూడగానే "రా" అంటూ తన రూములోకి దారితీసింది. నేను వెనక నడిచాను. ఇద్దరం యెదురెదురుగా కూర్చున్నాం. ఆమె నాకేసి అలా చూస్తూ వుండిపోయింది చాలాసేపు.

చివరికి అంది: "నిన్న మా యింటి ముందో నీలం రంగు కారు ఆగింది. చూశావా?"

చూశానన్నట్టు తలూపాను ఎక్కడో ఏదో కథలో వర్ణించినట్టు అది పడవలాంటి కారు.

"దాంట్లో యెవరు వచ్చారో వూహించగలవా?"


మీకు నచ్చేవి - మీరు మెచ్చేవి.....
మల్లాది వెంకట కృష్ణమూర్తి రచనలు

| | |
|---|---|
| సముద్రపు దొంగలు | 7.00 |
| దురదృష్టవంతులు | 7.00 |
| ఒకటి ఒంటరి అంకె | 6.00 |
| పారిపోయిన ఖైదీలు | 6.00 |
| పదమూడు సంఖ్యారాగం | 8.00 |


డీలక్స్ పబ్లికేషన్స్ ఏలూరురోడ్ విజయవాడ-2

నేను మాట్లాడలేదు. చటుక్కున ఆమె అంది. "నాకు పెళ్ళనాయి నాకు చెప్పలేదు నాన్నవాళ్ళొచ్చే వరకు. దాదాపు సెటిల్ అయిపోయినట్టే."

"నేను షాక్ అవలేదు ఇరవైయేమంది డాక్టర్లు రోగిని పరీక్షించి చచ్చిపోతాడని చెప్పిన తర్వాత ఇరవయ్యొకటో డాక్టరు పరీక్షించి అదే విషయాన్ని చెబితే ఆ రోగి తాలూకు వ్యక్తులు ఎలా తీసుకుంటారో నేను ఆ వార్తను అలాగే తీసుకున్నాను.

"కంగ్రాట్స్" పొడిగా అన్నాను.

"డామిట్ అండ్ షట్ యువర్ మౌత్."

ప్రియకంత కోపం వస్తుందని నేననుకోలేదు. మళ్ళీ కొన్ని క్షణాలు నిశ్శబ్దం. "ఎక్స్యూజ్ మి." ఆ మాట ఆమెకు నా నుంచే అలవాటయింది.

నేను నవ్వాను.

"రవీ.నిన్నంతా ఆలోచించాను. ఇది నిజం. నువ్వు లేకపోతే నేను బతకలేను నువ్వు నాకు కావాలి" ఆగింది ఆమె.

నేను కంగారు పడ్డాను. "చూడు ప్రియా నన్ను క్షమించు. నా పరిస్థితి ఆలోచించు. నా మీద నువ్వు ఆశలు పెట్టుకోవడం మూర్ఖత్వం."

"సరైన కృషి వుంటే ఏ ఆశేనా తీరుతుంది."

"అది పొరపాటు ప్రియా. ఉదాహరణకి నా ట్రాన్సిష్టరు విషయం చూడు. కొందామని ఎంత కాలంనుంచో అనుకుంటున్నాను. కాని కొనలేకపోయాను. ప్రియా నేను బీదవాణ్ని. అసమర్థుణ్ని. అఫ్ట్రాల్ ఓ రేడియో, ఓ రెండొందల రూపాయల రేడియో పొందలేకపోయాను. ఇంక నిన్నెలాగ పొందగలను" నా గొంతు పూడుకుపోయింది.

"రవీ అదంతా వేరు. ఇదివేరు. మనం ఎక్కడికేనా వెళ్ళిపోదాం. దూరంగా వీళ్ళెవళ్ళకీ కనిపించకుండా నాతోబాటు డబ్బూ నగలూ తీసుకొస్తాను అక్కడ మనం కొత్త జీవితం ప్రారంభిద్దాం."

"అదంత సులభంకాదు ప్రియా. నామాట విను. మన పరిస్థితుల గురించి ఆలోచించు. మన కలయిక ఎవరికీ ఇష్టం ఉండదు. అదీ కాకుండా నాపైన ఇంకా పెళ్ళవవలసినవాళ్ళు ఐదుగురున్నారు."

ప్రియ కుర్చీలోంచి లేచొచ్చి నాచేతులు పట్టుకుంది.

"రవీ ప్లీజ్-ఈ ఒక్కసారికీ నా మాట విను. జీవితాంతం నీమాట వింటాను."

"ప్రియా నన్ను క్షమించు."

నా మీద నాకే చిరాకు వేసింది.

"నువ్వింత పిరికివాడి వనుకోలేదు. పరిస్థితులు. పరిస్థితులు అంటూ నన్ను విసిగించకు."

నేను మాట్లాడలేదు. ఆమె ఆవేశంలో వుంది.

"నువ్వేకాదు మీ మొగవాళ్ళందరూ పిరికివాళ్ళే. "దేవదాసు" చదివినప్పుడనుకున్నాను. దేవదాసు డబ్బుని వొదిలి పార్వతితో వెళ్ళలేక పోయాడని. కాని నువ్వు దరిద్రాన్నొదిలికూడ రాలేక పోతున్నావ్."

"నేను దురదృష్టవంతుణ్ణి ప్రియా. నువ్వు ఆవేశాన్ని ఆపుకుని ఆలోచించు. నేను చెప్పిందే మంచిదిగా తోస్తుంది. ప్రియా నువ్వు చెప్పినట్టు చేస్తే మనకి జీవితంలో సుఖం వుండదు. డబ్బులేక సంఘం విసుర్లు భరించలేక మనం తర్వాత ఆవేశంలో చేసిన పనికి పశ్చాత్తాపపడవచ్చు. ఒకర్నొకరం ద్వేషించుకుంటూ కలిసి జీవించడం కంటే ఇలాగే విడిపోవడం మంచిది."

ఆమె నాకేసి అలా చూస్తూ కూర్చుండిపోయింది. బహుశా ఆలోచిస్తోంది. చివరికి లేచి వెళ్ళి డ్రాయరులోంచి ఓ ఫొటో తెచ్చి నా ఒళ్లో పడేసింది. "చూడు నీకంటే అందంగా ఉన్నాడు" అంది.

అవును నిజంగానే అతను అందంగా వున్నాడు.

"ఎమ్మెస్ ఫైనల్ ఇయర్ చేస్తున్నారు- కట్నమెంతో తెలుసా?"

"ఎంత."

"లక్ష."

లక్షంటే లక్ష కాదు. ప్రియ ఒక్కతే కూతురు కాబట్టి వాళ్ళ నాన్నగారి ఆస్తంతా ఆమెకే చెందుతుంది.

నేనొక వెర్రి నవ్వు నవ్వి అన్నాను. "మరో సంవత్సరంలో నా బికాం. అయిపోతుంది. అప్పుడు నాకెలాగా ఉద్యోగం రాదు మీ ఆయనతో చెప్పి నాకుద్యోగం వేయిద్దువుగాని"

ఆమె నా మాటలు విన్నట్టుగాలేదు. చివరకి ఆ ఆలోచనల నుంచి తేరుకున్నట్లుగా అంది. "రవీ నువ్వు చెప్పినట్టే. చేస్తాను. కాని నువ్వు నా పెళ్ళికి రావద్దు. నాకింకెప్పుడు కనిపించొద్దు. కనిపించడానికి కాని మాట్లాడడానికి కాని ప్రయత్నించకు. ఎందుకంటే నేను . నేను నిన్నంత ప్రేమిస్తున్నాను "

నేను లేచి వచ్చేశాను. బాధగా వుంది. కాని ఏదో రిలీఫ్‌గా వుంది. చాలా కాలం నుంచి రోగంతో తీసుకుంటున్న వ్యక్తి చచ్చిపోతే అతనికి సేవ చేస్తూన్న బంధువులు ఎలా ఫీల్ అవుతారో అలా ఫీల్ అయ్యాను. ఎప్పటికేనా తెగిపోవలసిన బంధం అది. ఇప్పుడే తెగిపోయింది.

ప్రియ పెళ్ళి అందరు డబ్బున్నవాళ్ళ పెళ్ళి జరిగినట్టే జరిగింది. ఇంట్లో అందరూ వెళ్ళారు - నేను తప్ప పెళ్ళి రెండు రోజులూ ఇంట్లో అందరూ అక్కడే భోంచేశారు. అవును అలాటి భోజనం మాలాటివాళ్ళకు లభించడం అరుదు. నేను రానందుకు ఇంట్లో అందరూ కారణం అడిగారు "ఒంట్లో బాగాలేదు" అన్నాను. కాని "ఏమిటి బాగాలేదు" అని ఎవరూ కనుక్కోలేదు. ఇంట్లో ఎవరికీ అంత ఓపికలేదు.

* * *

"రవీ"

నెను ఆగాను. ఆ పిలుపు నాకు చిరపరిచయం. ఆ పిలుపులో నా కెందుకో అనురాగం ధ్వనిస్తుంది. ఆ పిలుపు ప్రియది కాదు. ప్రియ వాళ్ళమ్మగారిది.

"ఏవిటసలు కనిపించటం మానేశావ్?"

జవాబేం చెప్పాలో తెలీలేదు.

"పరీక్షలకని అప్పుడే చదవడం మొదలు పెట్టేశావా? ఫస్ట్ క్లాసొస్తుందికదా"

నేను మాట్లాడలేదు. ఆమె చేతిలో వెండి సజ్జ వుంది. గుడి నుంచి వస్తున్నట్టుంది.

"ఇంటికి రా నీతో చిన్నపనుంది" నడిచాను ఆవిడ పక్కనే. అప్పుడే గమనించాను. ఆవిడ కంటె నేను బాగా పొడుగు. పెద్ద వాణ్ణయిపోయినట్టుగా అనిపించింది. అవును నాకిప్పుడు ఇరవై ఏళ్ళు.

"ప్రియ వెళ్ళిపోయిన తర్వాత యిల్లంతా బావురు మంటోంది. నా కసలు తోచటల్లేదు. ఏదో బెంగగా వుంటోంది " నేను సోఫాలో కూర్చున్న తర్వాత అందా

ఉచితము! ఉచితము!

# తెల్ల మచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును త్వరలోనే చర్మం మామూలు రంగు పొందును. ప్రచారం నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలకు :

Krishna Chandra Vaidava (AJ)
P. o Katri Sarai (GAYA) INDIA

విడ. లోపలికివెళ్ళి ఏదో గ్లాసుతో తీసుకొచ్చి యిచ్చింది. నేను వద్దనలేదు. నాలిక్కేదో పుల్లగా తియ్యగా తగిలింది. "ఇదే చివరిసారి వీళ్ళింట్లో ఫ్రూట్ జ్యూస తాగడం" నా మనస్సు నాకు రహస్యంగా చెప్పింది.

"ప్రియ దగ్గరనుంచి వుత్తరంవచ్చింది అక్కడ చాలా బాగుందిట అందరూ దీన్ని చాలాబాగా చూస్తున్నారుట. వెళితే త్వరలోనే ఇదీ వాళ్ళాయనా అమెరికా వెళ్ళొచ్చుట."

ఆవిడ ఆగింది యెందుకో. ఆవిడ ముఖంలోకి ఏదో విచిత్రమైన ఎక్స్ప్రెషన్ వచ్చింది.

"రవీ! నాకు ప్రియ అంతా చెప్పింది. నువ్వు చాలా మంచిపని చేశావ్...."

మళ్ళీ అగింది ఆవిడ.

"మొన్నటి వుత్తరంలో నీకు కూడ చిన్న స్లిప్ పెట్టింది" అంటూ డ్రాయర్ సొరుగులోంచి చిన్న కాగితం తీసుకొచ్చి ఇచ్చింది.

రవీ!

నీకు ఉత్తరం రాద్దామని ఎప్పుడూ అనుకోలేదు. కాని రాస్తున్నాను. నేనిక్కడ చాలా సుఖంగా వున్నాను. మా ఆయన చాలా మంచివారు. నిన్న నా పుట్టినరోజు. మా ఆయన నాకు ఏం ప్రజెంట్ చేశారో ఊహించగలవా? ట్రాన్సిస్టర్. అవును. ఓ అందమైన అతి ఖరీదైన ట్రాన్సిస్టరు. ఇక్కడ ఇంట్లో అందరికీ ట్రాన్సిస్టరు న్నాయి— నాకుతప్ప. నాది ఇంటిదగ్గర ఒదిలి వచ్చేశా. అప్పుడే నువ్వు గుర్తుకు వచ్చావు (నిన్ను మర్చిపోయానంటె నమ్మగలవా?). రవీ నాదో కోరిక. తీరుస్తావ్ కదూ—ప్లీజ్. నా ట్రాన్సిస్టరు నువ్వు తీసుకో. నా గుర్తుగా నీకది ఇవ్వటల్లేదు. ఎందుకంటె నువ్వు నన్ను మర్చిపోలేవు. మరెందుకంటే? నీకు ట్రాన్సిస్టర్ కావాలి. నేను కావాలన్న కోరికకంటె అది తీవ్రమైన కోరిక. తీసుకుంటావ్ కదూ?"

—ప్రియ

మళ్ళీ చదివాను. శరీరం అంతా అదోలా అయిపోయింది. కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. ఆపుకోలేకపోతున్నాను. తలెత్తాను ఆవిడ ట్రాన్సిస్టరుతో నిలబడి వుంది. ఆవిడ ఏదో అంటోంది నాకర్థం కాలేదు. అందుకున్నాను ట్రాన్సిస్టరుని.

"థాంక్స్- వస్తానండీ."

"మంచిది. వస్తూవుండు బాబూ."

నా అడుగులు తడబడుతున్నాయి. వెళ్ళేటప్పటికి ఇంట్లో ఎవళ్ళూలేరు- విచిత్రంగా - అమ్మతప్ప. ఇల్లు శ్మశానంలా నిశ్శబ్దంగా వుంది.

"ఏరా అలా ఉన్నావ్." అమ్మ కంఠంలో మాతృత్వం ధ్వనించింది. వెళ్ళి మంచంమీద పడుకున్నాను. "తల పోటుగా వుందమ్మా" అన్నాను.

"కొంచెంసేపు పడుకో- లైటార్పేస్తాను" అంది అమ్మ—లైటారిపోయింది.

గుండెలమీద పెట్టుకున్నాను ట్రాన్సిష్టరుని. దాని స్పర్శ ప్రియ స్పర్శలా వుంది. ఆన్ చేశాను- ట్యూన్ చేస్తున్నాను ఏవేవో స్టేషన్లు కదిలిపోతున్నాయి. నా మనస్సులో ఏవేవో సంఘటనలు కదిలిపోతున్నాయి. గమ్యంలేని నా జీవితంలాగే వుంది నా ట్యూనింగ్. పాట వస్తోంది "జబ్ జబ్ బహార్ ఆయీ...."

"వసంతం వచ్చినప్పుడల్లా నువ్వు గుర్తుకొస్తావ్" అంటున్నాడు రఫీ

నాలోని బాధ మరింత ఎక్కువయ్యింది. కళ్ళమ్మట నీళ్ళు కారిపోతున్నాయి. నా చిరకాల కోరిక రేడియో వచ్చింది. కాని సంతోషం లేదు. నేనేదో కోల్పోయాను- అమూల్యమైనది— తిరిగి రానిది. ●

పాఠకుల అభిమానానికి అభివందనాలు!

పాఠకుల 'ఆదరణలోనే పత్రికలు పుష్పించి ఫలిస్తాయి. పదిహేడేళ్ళక్రితం 'జ్యోతి' తొలి సంచికని మీరు హృదయ పూర్వకంగా ఆహ్వానించి అభిమానించారు. ఆ అభిమానమే ఈనాడు 'జ్యోతి' ని దేశంలోనే అత్యధికంగా చదవబడుతున్న తెలుగు మాసపత్రికగా శిఖరాగ్రాన నిలిపింది. భారత దేశమంతటా 8.12.000 మంది పాఠకులు ప్రతి నెలా 'జ్యోతి' ని చదువుతున్నారని 1978 సంవత్సరపు నేషనల్ రీడర్‌షిప్ సర్వేలో తేలింది. వయోపరిమితి లేకుండా, అన్ని ఆదాయ వర్గాలకు చెందిన, విద్యావంతులు, అధికాధికంగా చదువుతున్న మాసపత్రికగా 'జ్యోతి' తన ప్రత్యేకతను నిరూపించుకుంది. మీ అభిమానాన్ని యింతగా చూరగొన్నందుకు, నిజంగా 'జ్యోతి' గర్విస్తోంది. చెక్కు చెదరని మీ ఆదరాభిమానాలవల్లనే నేటికీ 'జ్యోతి' మీ అభిరుచులకు అనువైన రచనలను అందించగలుగుతోంది. ఏకకాలంలో మూడు సీరియల్ నవలలు రసవత్తరమైన వ్యంగ్య రచనలు, జీవిత వాస్తవాలను కళ్ళకు కట్టే కథలు, 'కొత్తపుస్తకంతో కొంతసేపు' వంటి ఆలోచనాత్మకమైన యితర శీర్షికలతో, సినిమా విశేషాలతో అభిరుచిగల పాఠకుల అభిమాన మాస పత్రికగా వెలువడుతోంది. 'జ్యోతి'

సత్సాహిత్యానికి ఉత్తమవేదిక సచిత్ర మాసపత్రిక

17. B. రాజారాం కాలనీ, మద్రాసు- 600 024